31వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

గురువారం 01 జనవరి 2026




## డిప్యూటీ సిఎం పర్యటన విజయవంతం చేయాలి

◆జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్



చురకలు ప్రతినిధి, జగిత్యాల, డిసెంబర్ 31 : ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జనవరి 3న కొండగట్టు పర్యటన సందర్భంగా చేపట్టిన ఏర్పాట్లను చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్లు బుధవారం పరిశీలించారు. డిప్యూటీ సీఎం పర్యటన సందర్భంగా భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, సభా స్థల ఏర్పాట్లు, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ పలు సూచనలు చేశారు. అనంతరం హెలిప్యాడ్, శిలాఫలకం మరియు గుడి ఆవరణ ప్రదేశంలో జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పర్యటనను విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ శేషాద్రిని రెడ్డి, జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, ఆలయ ఈవో, డీఎస్పీ తో పాటు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### హుజురాబాద్ నియోజకవర్గంలో..

## చలికాలంలో వేడి పుట్టిస్తున్న మున్సిపల్ రాజకీయం

◆వార్డులు రిజర్వేషన్లపై అందరి దృష్టికి



(కోరెం సుధాకర్ రెడ్డి చురకలు ప్రతినిధి, హుజురాబాద్)

హుజురాబాద్ నియోజకవర్గంలో మున్సిపల్ రాజకీయం చలికాలంలోనూ వేడి పుట్టిస్తోంది.హుజురాబాద్ నియోజకవర్గంలో ముఖ్యమైన హుజురాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీలు ఉన్నాయి. మున్సిపల్ ఎన్నికల ప్రక్రియలో అధికార యంత్రాంగ నిమగ్నమైంది. మొదట ఓటర్ లిస్టు ఆధారంగా వార్డుల విభజన కార్యక్రమం జరుగుతోంది.తదనంతరం వార్డులకు రిజర్వేషన్ల కేటాయింపు జరగనుంది. దీంతో అందరి దృష్టి చైర్మన్ పదవితో పాటు ఆయా వార్డుల కౌన్సిలర్ పదవులకు రిజర్వే షన్లు ఏ కేటగిరికి వస్తాయి?అనే అంశంపై కేంద్రీకృతమైంది.ఈ ప్రక్రియను సాంకేతికంగా అధికార యంత్రాంగం చేస్తోంది.

**వేడెక్కుతున్న మున్సిపల్ రాజకీయం**

హుజురాబాద్ లో మున్సిపల్ రాజకీయం వేడెక్కుతోంది. హుజురాబాద్,జమ్మికుంట రెండు మున్సిపాలిటీలను కైవసం చేసుకునేం దుకు మూడు ప్రధాన పార్టీలు తమ బలగాలతో సిద్ధమవుతున్నాయి. వీటిని కైవసం చేసుకోవడం ఆ పార్టీలకు కూడా సవాలే.హుజురాబాద్ నియోజకవర్గంలో బిఆర్ఎస్‌కు పాడి కౌశిక్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తుండగా..కాంగ్రెస్ కు వొడితల ప్రణవ్ బాబు, బీజేపీకి ఈటల రాజేందర్ తో పాటు కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రాతినిధ్యం వహిస్తున్నారు.

ఐతే..కాంగ్రెస్‌లో పెద్దగా వర్గపోరు లేదు.ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ అప్పుడప్పుడు హుజురాబాద్ సందర్శి స్తున్నారు.బీజేపీలో మాత్రం వర్గపోరు బండి ఈటల వర్గాల మధ్య ఎక్కువగా ఉంది.ఈ విషయం ఇటీవల బీజేపీ అధిష్టానం దృష్టికి కూడా వెళ్ళింది.బీజేపీకి గ్రూపుల పోరుతో నష్టం జరుగుతున్నట్లు గ్రామ పంచాయతీ ఎన్నికల్లో స్పష్టంగా కనిపించినట్లు ఆ పార్టీ వర్గాలే చెప్తున్నాయి.బండి వర్గాన్ని ఈటల వర్గం,ఈటల వర్గాన్ని బండి వర్గం ఓడించే యత్నాలు చేసినట్లు ప్రచారం జరిగింది.మొన్నటి గ్రామ పంచాయతీ ఎన్నికల్లో మూడు పార్టీలు పోటాపోటీగా పని చేసాయి.బిఆర్ఎస్,కాంగ్రెస్ తమ సత్తా చాటాయి.హుజురాబాద్, జమ్మికుంట మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు తాజా మాజీచైర్మన్లు,వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు ఆసక్తి చూపుతున్నారు. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఆయా పార్టీల ఆశావహులంతా ప్రజలతో తమ పూర్వ సంబంధాలు పునరుద్ధరించుకునే పనిలో ఉన్నారు.ఈ ఎన్నికల్లో గెలిచి తమ సత్తాను,రాజకీయ ఆధిపత్యాన్ని స్పష్టంగా తెలియజేయాలని రాజకీయ పక్షాలు,నేతలు ఆరాటపడుతున్నారు.

## రోడ్డుపక్కన టీ తాగుతూ సమస్యలపై ఆరాతీసిన మంత్రి అడ్లూరి



చురకలు, విలేఖరి,వెల్గటూర్, డిసెంబర్ 31 : జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రంలో బుధవారం ఉదయం రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మన్ కుమార్ వెళుతున్న కాన్వాయ్ ఒక్కసారిగా రోడ్డు పక్కన ఆగడంతో అందుబాటు లో ఉన్న ప్రజలు, నాయకులు ఆయన వద్దకు చేరి అభివాదం చేయగా రోడ్డుపక్కనున్నఆయన అభిమాని బండమీది లచ్చయ్య టీ కొట్టువద్దకు వెళ్లి లచ్చన్న అంతా క్షేమమేనా అంటూ ఆరోగ్యం గురించి అడిగి తెలుసు కొన్నారు.టీ తాగుతూ టీకొట్టు లచ్చన్న ఆరోగ్య విషయం లో ఒకసారి ఆసుపత్రిలో పరీక్షలు చేయించాలని మాజీ సర్పంచ్ మురళీగౌడ్ కు సూచించారు. అదే విదంగా కాంగ్రెస్ నాయకుడు లకుమల్ల దేవయ్య ఆరోగ్య పరిస్థితిపై ఆరాతీశారు. అక్కడికి చేరుకున్న అయ్యప్పదీక్షాపరులతో నిర్మాణం లోఉన్నఅయ్యప్ప ఆలయపనుల వివరాలనుఅడిగి తెలుసుకున్నారు. రోజు వారి తమ పనులతో బిజీ బిజీ గా ఉండే రాష్ట్ర మంత్రి అడ్లూరి తన అభిమాని టీ కొట్టు వద్ద ఆగి టీ తాగుతూ వారి యోగక్షేమాలు తెలుసుకొని తన వద్దకు చేరిన ప్రజలతో నవ్వుతూ కాసేపు ముచ్చటిస్తూ సమస్యల పై ఆరాతీసి అక్కడే ప్రస్తావనకు వచ్చిన ఒకరిద్దరు వికలాంగుల కు పింఛన్ మంజూరికి చర్యలు తీసుకోవడం పట్ల పలువురు మంత్రికి అభినందనలు తెలిపారు.

### డిప్యూటి సీఎం పవన్ కళ్యాణ్

## పర్యటనకు పటిష్ట బందోబస్తు

◆కొండగట్టులో ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్



చురకలు ప్రతినిధి, జగిత్యాల, డిసెంబర్ 31 : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కొండగట్టు ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పర్యటన సందర్భంగా చేపట్టాల్సిన భద్రతా ఏర్పాట్లను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ బుధవారం ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా హెలిప్యాడ్ ప్రాంతం, వాహనాల పార్కింగ్ స్థలాలు, ట్రాఫిక్ రూట్లు,బందోబస్తు ఏర్పాటు చేయాల్సిన ముఖ్య ప్రదేశాలు తదితర అంశాలను సమగ్రంగా తనిఖీ చేశారు. అనంతరం అక్కడ ఉన్న పోలీసు అధికారులు,ఇతర శాఖల అధికారులతో సమావేశమై, బందోబస్తు పరంగా చేపట్టాల్సిన చర్యలపై పలు కీలక సూచనలు చేశారు.

ఉప ముఖ్యమంత్రి పర్యటన సమయంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వాహనాల రాకపోకలు సజావుగా నిర్వహించాలని ,ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు.ముఖ్యంగా రద్దీ ప్రాంతాల్లో అదనపు పోలీస్ బలగాలను మోహరించాలని సూచించారు.




## గ్రూప్ త్రీ ఆఫీసర్‌గా టేలరిస్ట్ కుమారుడు సాయికృష్ణ ఘనత



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట డిసెంబర్ 31** : కృషి ఉంటే మనుషులు రుషులవుతారు మహా పురుషులవుతారు" అన్న చందంగా రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన రామగిరి సాయి కృష ఎన్నో ఆర్థిక ఇబ్బందులు సామాజిక సవాళ్ళను ఎదుర్కొంటూ లక్ష్యాన్ని వీడకుండా చదివిన సాయికృష్ణ తాజాగా విడుదలైన టి జి పి ఎస్ సి గ్రూప్ త్రీ ఫలితాల్లో అత్యుత్తమ ర్యాంక్ సాధించి ప్రభుత్వ ఉద్యోగానికి ఎంపికయ్యాడు.సాయికృష్ణ తండ్రి రామగిరి దయానంద్ టైలరిస్టు తల్లి నిర్మల సామాన్య మధ్యతరగతి కుటుంబం కావడంతో ఎల్లారెడ్డిపేట మండల కేంద్రం నుండి కామారెడ్డి జిల్లా కేంద్రానికి వలసవెళ్ళి అక్కడే స్థిరపడి నివాసమై ఉంటున్నారు.తల్లిదండ్రులు కష్టపడి సాయికృష్ణను కామారెడ్డి హైదరాబాద్‌లో ఉన్నత చదువులు చదివించారు తన విద్యాభ్యాసము మరియు పోటీ పరీక్షల ప్రిపరేషన్ సమయములో అనేక ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొన్నారు.అయినప్పటికీ కొడుకు చదువుపై తల్లిదండ్రులు చూపిన నమ్మకం అందించిన ప్రోత్సాహం ఆయనను ఉన్నత శిఖరాలకు ప్రోత్సాహించింది సాయికృష్ణ తన ప్రిపరేషన్ జర్నీలో అనుసరించిన ముఖ్యమైన అంశాలు ప్రతిరోజు కనీసం 8-10గంటలు క్రమశిక్షణతో కూడిన అధ్యయనం ప్రామాణిక పుస్తకాలు తెలంగాణ హిస్టరీ ఎకనామి మరియు పాలిటీ విషయాలలో అతెంటిక్ అకాడమీ పుస్తకాలకు ప్రాధాన్యత ఇవ్వడం చదివిన అంశాలను పదేపదే గుర్తు చేసుకోవడం మరియు మాక్ టెస్టులు రాయడం సాయికృష్ణ తన ప్రిపరేషన్ ప్రయాణం ఎలా సాగింది ఆయన అనుసరించిన స్ట్రాటజీ ఏమిటి ఏ పుస్తకాలు చదువుతే విజయం సాధించవచ్చు వంటి పూర్తి వివరాలను ఆయన చురకలు ప్రతినిధితో తన అభిప్రాయాన్ని పంచుకున్నారు. గ్రూప్ త్రీ ఆఫీసర్‌గా ఎంపికైన సాయికృష్ణను వారి తల్లిదండ్రులైన దయానంద్ నిర్మలను కాంగ్రెస్ పార్టీ నాయకులు నేవూరి వెంకట్ రెడ్డి సద్ది లక్ష్మారెడ్డి దోమ్మాటి నరసయ్య,షేక్ గౌస్ బాయి,బండారి బాల్రెడ్డిలు అభినందించారు.

## వికెపి ఫిట్ సెక్రటరీగా గోపాల భూమయ్య



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ డిసెంబర్ 31** : కమాన్‌పూర్ గ్రామపంచాయతీ పరిధిలోని బాపూజీ నగర్ కు చెందిన గోపాల భూమయ్యను ఐ ఎన్ టి యు సి ఫిట్ సెక్రటరీగా నియమిస్తూ ఐ ఎన్ టి యు సి అధ్యక్షుడు జనక్ ప్రసాద్ ఉత్తర్వులను జారీ చేశారు.సింగరేణి సంస్థ ఆర్ జి 2 పరిధిలోని వకీల్ పల్లి గనిలో పనిచేస్తున్న గోపాల భూమయ్యకు ఈ పదవిని అప్పగించారు. గోపాల భూమయ్య ఐఎన్టీయూసీలో చురుకైన నాయకునిగా ఉంటూ గత ఐ.ఎన్.టి.సి ఎన్నికల్లో గెలుపులో కీలక పాత్ర వహించాడు. తన నియామకానికి కృషి చేసిన అర్జీటు శంకర్ నాయక్‌కు, ఆయన నియామకం పట్ల రాకం శ్రీకాంత్,శ్రీధర్ గౌడ్,గణేష్, దొంగల కుమార్, విజయ్ కుమార్, తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## అలరించిన గ్రాండ్ పేరెంట్స్ డే వేడుకలు




**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ డిసెంబర్ 31** : పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండల పరిధిలోని ఘన్ శ్యామ్ దాస్ నగర్ గ్రామపంచాయితీ లోని ప్రముఖ పాఠశాల అయిన "యూనివర్సల్ ఐ.ఐ.టి. ఫౌండేషన్ హై స్కూల్" బుధవారం రోజున "గ్రాండ్ పేరెంట్స్ డే" కార్యక్రమం జరపడమైనది.ఈ కార్యక్రమంలో భాగంగా నర్సరీ చిన్నారుల తాతయ్య, నాయనమ్మలు అమ్మమ్మలను ఆహ్వానించి చిన్నారుల చేతుల మీదుగా స్టేజీమీదు శాలువా కప్పి సగౌరవంగా సత్కరించడ మైనది.తాతయ్య,నాయనమ్మ లకు ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు ఇవ్వడమైనది.పాఠశాల మేనేజ్మెంట్ అత్యధిక సంఖ్యలో బహుమతి ప్రధానం చేశారు.చిన్నారుల రైమ్స్,ఉపన్యాసాలు. సందరోచిత నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా పాఠశాల నిర్వహకులు (కరస్పాండెంటు) శ్రీ.మహమ్మద్ ఇస్మాయిల్ మరియు ప్రధానోపాధ్యా యులు సయ్యద్ అఫ్జల్ గారు మాట్లాడుతూ పిల్లలు తల్లిదండ్రులను ఎలా గౌరవిస్తారో వారి తల్లిదండ్రులు కూడా గౌరవా స్పదులే పెద్దలను గౌరవించాలని పిల్లలకు తల్లిదండ్రులు సర్వస్వం ధారపోస్తారు కాబట్టి పిల్లలు పెద్దవాళ్ళను గౌరవించాలని వారి అవసరాలు తీర్చాలని వారి అమూల్యమైన సందేశాన్ని అందించారు.

# స్వాతంత్ర్యానికి పూర్వమే ఆంధ్రప్రభ

**- ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిలా**

**- క్యాలెండర్ల ఆవిష్కరణలో నేతలు**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ డిసెంబర్ 31** : స్వాతంత్ర్యం పూర్వం నుంచే పాఠకులకు సేవలందిస్తున్న ఏకైక దిన పత్రిక ఆంధ్రప్రభ అని, ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా పని చె స్తుందని కమానప్పూర్ మండల నాయకులు పేర్కొన్నారు. బుధవారం కమానప్పూర్ మండల కేంద్రంలో ఆంధ్రప్రభ - 2026 నూతన సంవత్సర క్యాలెండర్లను కాంగ్రెస్,బీఆర్ఎస్,బీజె పీ,బీసీ సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధుల చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్రానికి పూర్వం నుంచే ఆంధ్రప్రభ దినపత్రిక పాఠకులకు అందుబాటులో సేవలం దించిందని గుర్తు చేశారు. అలాగే ప్రజల సమస్యలు ఎత్తి చూపడంతో పాటు ప్రజల గొంతును ప్రభుత్వానికి వినిపించేలా పాలకులకు, ప్రజలకు వారధిగా ఆంధ్రప్రభ నిలుస్తుం దన్నారు.ఆంధ్రప్రభ రాజకీయాలక తీతంగా ప్రజల గొంతును ప్రభుత్వానికి వినిపించే వారధిగా నిలస్తూ మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ వైనాల రాజు,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సయ్యద్ అన్వర్,బిజెపి మండల అధ్యక్షుడు కొయ్యడ సతీష్, టిఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు కమ్మగొని అనిల్ గౌడ్,మాజీ ఎంపీపీలు కోలేటి మారుతీ,మల్యాల రామచంద్రంగౌడ్, మాజీ సింగిల్ విండో చైర్మన్ భాస్కర రావు,సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్,మచ్చగిరి రాము,నల్లవెల్లి శంకర్, ఆకుల ఓదెలు,పిల్లి చంద్రశేఖర్,కటకం రవీందర్,అంబిరి శీను,జంగేపల్లి అజయ్,గుమ్మడి వెంకన్న,గుమ్మడి సతీష్,నాగారం సర్పంచ్ పొన్నగంటి కుమార్,ఉప సర్పంచ్ రఫిక్ సోహెల్ కోల నర్సా గౌడ్,కుక్క చంద్రమౌళి, కటకం నారాయణ,జంగపెల్లి అజయ్, మల్లారపు అరుణ్,పెద్దపల్లి శ్యామ్, జంగపెల్లి సతీష్,మెహరాజ్ ఖాన్లు పాల్గొన్నారు.

# సంచలన కేసులో ఆరుగురికి జీవిత ఖైదు

**-పెట్రోలు పోసి హత్య చేసిన కేసులో ఆరుగురికి జీవిత ఖైదు, ఒక్కొక్కరికి 10,000 జరిమాన**

**-కీలక తీర్పును వెలువరించిన ఫస్ట్ అడిషనల్ జిల్లా, సెషన్ న్యాయమూర్తి నారాయణ**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, డిసెంబర్ 31** : హైదరాబాద్‌లోని అల్వాల్‌కు చెందిన రాచర్ల పవన్ కుమార్ (40) అనే సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌ను మల్యాల మండలం బల్వంతాపూర్ గ్రామ శివారులోని ఆశ్రమంలో అతని భార్య, వారి కుటుంబ సభ్యులు కలిసి పెట్రోలు పోసి నిప్పంటించి హత్య చేసిన కేసులో, ఆరుగురు నిందితులకు జీవిత ఖైదు శిక్షతో పాటు ఒక్కొక్కరికి రూ.10,000 జరిమానా విధిస్తూ నారాయణ తీర్పు వెలువరించారు.వివరలోనికి వెళ్తే హైదరాబాద్‌లోని అల్వాల్‌కు చెందిన రాచర్ల పవన్ కుమార్ బెంగళూరులో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తూ జీవనం సాగించేవాడు. అతనికి సుమారు 11 సంవత్సరాల క్రితం జగిత్యాల పట్టణానికి చెందిన క్రిష్టవేణితో వివాహం జరిగింది. ఈ దంపతులకు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. వివాహానంతరం కుటుంబ కలహాలు తలెత్తి, ఇరు కుటుంబాల మధ్య తీవ్ర వివాదాలు కొనసాగుతుండేవి. ఈ క్రమంలో క్రిష్టవేణి సోదరుడు జగన్ అనారోగ్యంతో మ ృతి చెందాడు. ఆ మరణానికి పవన్ కుమారే కారణమని అనుమానించిన క్రిష్టవేణి కుటుంబ సభ్యులు అతనిపై పగ పెంచుకున్నారు. ఈ నేపథ్యంలో,వివాదాలు సర్దుబాటు చేసుకునేందుకు, భార్యను తీసుకువచ్చే ఉద్దేశంతో పవన్ కుమార్ 2020 నవంబర్ 28న హైదరాబాదు నుండి బల్వంతాపూర్ గ్రామ శివారులోని ఆశ్రమానికి వెళ్లాడు. అక్కడికి చేరుకున్న అనంతరం, ముందస్తు ప్రణాళిక ప్రకారం అతని భార్య క్రిష్టవేణి, పెద్ద బావ మరిది విజయ్, చిన్న బావ మరిది భార్య సుమలత, వారి తల్లి ప్రమీలతో పాటు మరి కొందరు కలిసి పవన్ కుమార్‌ను ఆశ్రమంలోని ఒక గదిలో బంధించి,పెట్రోలు పోసి నిప్పంటించి హత్య చేశారు.రాష్ట్రవ్యాప్తంగా సంచల నం సృష్టించిన ఈ కేసులో మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు మల్యాల పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేయగా, సర్కిల్ ఇన్స్పెక్టర్లు కిషోర్, రమణమూర్తి లు కేసును దర్యాప్తు చేసి ఈ హత్య కు పాల్పడిన 7 గురు నిందితులు రాపర్తి సుమలత అలియాస్ రాపర్తి శ్రీ లక్ష్మి, రాచర్ల క ృష?వేణి,రాపర్తి ప్రమీల అలియాస్ రాపర్తి లక్ష్మి, రాందేని స్వరూప, రాపర్తి గంగాభవాని,ఉప్పు నిరంజన్ రెడ్డి, విజయ్ కేసు నమోదు అయన తరువాత మ ృతి చెందగా మిగతా వారిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచారు. ప్రభుత్వ పబ్లిక్ ప్రాసిక్యూటర్ (పీపీ), కోర్ట్ డ్యూటీ అధికారులు సాక్షులను ప్రవేశపెట్టగా, సాక్ష్యాధారాలను సమగ్రంగా పరిశీలించిన నారాయణ నిందితులపై నేరం రుజువైనట్లు నిర్ధారించి జీవిత ఖైదు శిక్షతో పాటు ఒక్కొక్కరికి 10,000 జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు.ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ శిక్ష నుండి తప్పించు కోలేరని పోలిసులు మరియు ప్రాసిక్యూషన్ వారు వ్యూహంతో న్యాయ విచారణ, న్యాయ నిరూపణ జరిపి కచ్చితంగా శిక్షలు పడేలా చేస్తారని సూచించారు. పై కేస్ లో నిందితులకు శిక్ష పడటంలో క ృషి చేసిన పీపీగా మల్లేశం, దర్యాప్తు అధికారులుగా ఇన్స్పెక్టర్లు కిషోర్ ,రమణమూర్తి, సి యం సి ఎస్ఐ శ్రీకాంత్, కోర్టు కానిస్టేబుల్ హరీశ్, సీఐసి కానిస్టేబుల్ రాజు నాయక్, కిరణ్ కుమార్ లు కోర్టుకు కీలకమైన సాక్ష్యాధారాలను సమర్పించి నిందితులకి శిక్ష పడటంలో క ృషి చేసిన పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు.

# రబీలో రైతులకు ఇబ్బందులు లేకుండా సాగునీటి సరఫరా

**-మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి**



**చురకలు విలేకరి, బీర్పూర్, డిసెంబర్ 31** : రోళ్లవాగు ఆయకట్టు రైతులకు రబీలో ఇబ్బందులు లేకుండా సాగునీటి సరఫరా చేసేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు చేపడుతుందని మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక రైతులు తమ సమస్య లను పరిశీలించి పరిష్కరించాలని కోరడంతో జీవన్రెడ్డి రోళ్లవాగు అర గుండాల ప్రాజెక్టును సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌తో ఫోన్లో మాట్లాడి పెండింగ్ పనులు పూర్తి చేయడానికి నిధులు మంజూరు చేయా లని కోరారు.దీంతో స్పందించిన మంత్రి అడ్లూరి నిధుల మంజూరుకు అధికారు లతో మాట్లాడారు. ఆనంతరం మాజీ మంత్రి జీవన్‌రెడ్డి మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా కాలువలను మరమ్మత్తులు చేసుకునే అవకాశం ఉంటే బాగుం టుందని,ఈ విషయాన్ని మంత్రి అడ్లూర్ దృష్టికి తీసుకెళ్లి జిల్లా కలెక్టర్ ద్వారా నిధులు మంజూరు చేయించినట్లు తెలిపారు. బీరూర్ ప్రాంత రైతులు, మత్స్యకారుల కు ఇబ్బందులు లేకుండా రబీలో సాగు నీరు అందిస్తామని,మత్స్యకారులకు చేసినారు అందించేలా చర్యలు తీసుకుం టామన్నారు.ఈ కార్యక్రమంలో పిఎసి ఎస్ చైర్మన్ సవీస్‌రావు, సర్పంచులు తోట శ్రీనివాస్,లక్ష్మణ్, మాజీ ఎంపిసి మసర్తి రమేష్,లక్ష్మణ్ రావు, జోగిరెడ్డి మల్లారెడ్డి,జితేందర్ యాదవ్, సుభాస్, రైతులు,సత్స్యకారులు పాల్గొన్నారు.

# ఘనంగా టీపీసీసీ డెలిగేట్ సుజిత్‌రావు జన్మదిన వేడుకలు

**చురకలు ప్రతినిధి,మెట్‌పల్లి, డిసెంబర్,31 :** టీపీసీసీ డెలిగేట్ కల్వకుంట్ల సుజీత్ రావు జన్మదినం సందర్భంగా మెట్‌పల్లి పట్టణం లో కాంగ్రెస్ కార్యాలయంలో ప్రత్యేకంగా తయారుచేసిన కేక్‌ను కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు.. సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి,ఐటి శాఖ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు సహకారంతో కోరుట్ల నియోజక వర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి టీపీసీసీ నాయకులు కల్వకుంట్ల సుజీత్ రావు నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రధానంగా అర్హులైన ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించడానికి తన వంతు సహకారాన్ని అందిస్తున్నారని



పేర్కొన్నారు.గతంలో ఎన్నడు లేని విధంగా కోరుట్ల నియోజకవర్గంలో అవసరమైన వారికి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు,ఎల్ఓసీ చెక్కులు అందించడానికి ఎంతో కృషి చేశారని తెలిపారు.కోరుట్ల నియోజకవర్గంలోని గ్రామాలు,వార్డులు,పట్టణాలు ఇలా అన్ని ప్రాంతాల్లో అవసరమైన అభివృద్ధి పనులను చేపట్టడానికి ప్రభుత్వం దృష్టికి తీసుకెళుతున్నారని అన్నారు.నియోజక వర్గంలో అపరిష్కృత సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడానికి సీఎం రేవంత్ దృష్టికి తీసుకెళుతుండడం అభినందనీయమని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా కోరుట్ల నియోజక వర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి టీపీసీసీ నాయకులు కల్వకుంట్ల సుజీత్ రావు అన్ని రకాల సహకారం అందిస్తారని ఆశ భావం వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తల నుండి ఆయనకు సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు.కోరుట్ల నియోజకవర్గ అభివృద్ధికి తాము సైతం భాగస్వాములు అవుతుండడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు.ఆయన ఎల్లప్పుడూ ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని ఆ దేవుని కోరుతున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్,మెట్‌పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబోదీన్ పాషా పాషా,కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందే మారుతి, మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్ములచిన్నారెడ్డి, పాతధాంరజ్ పల్లి ఉప సర్పంచ్ ఇప్పపల్లి గణేశ్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కోడిమ్యాల దీపక్ రాజ్, ఇబ్రహీంపట్నం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నల్లూరి సాగర్, మామిడి రాజశేఖర్,ఎండి జాఫర్, మొగిలి రాజేందర్,బైండ్ల శ్రీకాంత్, కోరే రాజ్ కుమార్,అయ్యప స్వాములు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేసేది కమ్యూనిస్టులే

**-జనవరి 18న ఖమ్మంలో జరిగే సిపిఐ శతజయంతి ముగింపు సభను జయప్రదం చేయాలి**

**-సిపిఐ జాతీయ నేత మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి పిలుపు**




**చురకలు ప్రతినిధి, కోరుట్ల, డిసెంబర్ 31 :** భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) శతజయంత ఉత్సవాల సందర్భంగా జగిత్యాల జిల్లా కోరుట్ల డివిజన్ కేంద్రంలోని కొత్త బస్టాండ్ వద్ద ఉన్న డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి సిపిఐ శ్రేణులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు అనంతరం భారీ ప్రదర్శన నిర్వహించి సిపిఐ కార్యాలయం ఎదుట బహిరంగ సభ ఏర్పాటు చేశారు ఈ సభలో పాల్గొన్న సిపిఐ జాతీయ నేత, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ 1925 డిసెంబర్ 26నస్థాపితమైన భారత కమ్యూనిస్టు పార్టీ దేశంలో 100 ఏళ్లు పూర్తి చేసుకున్నదని తెలిపారు దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం సాధించేందుకు కమ్యూనిస్టు పార్టీ ముందుండి పోరాడిందన్నారు నిజాం పరిపాలనలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ద్వారా నిజాంను గద్దె దించడంలో సిపిఐ కీలక పాత్ర పోషించిందని గుర్తు చేశారు భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం జరిగిన ఈ పోరాటంలో సుమారు 5 వేల మంది అమరుల య్యారని 3 వేల గ్రామాలు విముక్తి పొందాయని 10 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంపిణీ చేశారని వివరించారు పార్లమెంట్లు అసెంబ్లీలతో పాటు ప్రత్యక్ష పోరాటాల ద్వారా ప్రజల సమస్యల పరిష్కారానికి కమ్యూనిస్టులు నిరంతరం కృషి చేశారని చెప్పారు. మధ్యలో అనేక రాజకీయ పార్టీలు పుట్టి మాయమయ్యాయని కానీ ప్రజల పక్షాన నిలిచిన పార్టీగా సిపిఐ మాత్రమే నిలిచిందని చాడ వెంకటరెడ్డి స్పష్టం చేశారు.జనవరి 18న ఖమ్మంలో జరిగే సిపిఐ శతజయంతి ఉత్సవాల ముగింపు బహిరంగ సభకు ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు ఈ సందర్భంగా కమ్యూనిస్టు పార్టీ యోధుడు కార్మిక సంఘ నేత కామ్రేడ్ సి. ప్రభాకర్ స్మారక చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు బీడీ కార్మికులు అసంఘటిత రంగ కార్మికుల సంక్షేమానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు ఆయన ఆశయ సాధన కోసం కార్మికులు రైతులు కమ్యూనిస్టు శ్రేణులు ముందుకు సాగాలని నాయకులు పిలుపు నిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి చెన్న విశ్వనాథం రాష్ట్ర నాయకులు తాళ్లపల్లి లక్ష్మణ్ జిల్లా కార్యవర్గ సభ్యులు సుతారి రాములు ఎండి ముక్రం ఎండి మౌలానా కొక్కుల శాంత ఎన్నం రాధ మునుగురి హనుమంతు వెన్న మహేష్ ఎండి అక్రమ్ పాషా ఎండి ఉస్మాన్ కిరణ్ ఎద్దండి భూమయ్య పట్టణ నాయకులు తిప్పర్తి రమేష్ ఎండి ఆలీ చెన్న శ్రీనివాస్ రామిల్ల రాంబాబు ఎండి సమీర్ ఎండిగాని అందే వంశీకృష్ణ చాంద్ పాషా మ్యాదరి గణేష్ తదితరులు పాల్గొన్నారు ముందుగా శతజయంతి ఉత్సవాల సందర్భంగా రక్తదాతలను ముగ్గుల పోటీల విజేతలను సత్కరించారు అలాగే పార్టీ కార్యకలాపాల్లో పనిచేస్తూ మృతి చెందిన కార్యకర్తల కుటుంబాలను సిపిఐ మేమెంటోలు శాలువాలతో ఘనంగా సన్మానించి బహుమతులు అందజేశారు.

# శబరిమలైకి ఇరుముళ్ళతో బయలుదేరిన అయ్యప్ప స్వాములు

**చురకలు విలేఖరి వీణవంక డిసెంబర్ 31 :** వీణవంక మండల కేంద్రంలో అయ్యప్ప స్వాములు బుధవారం శివాలయంలో భక్తిశ్రద్ధల తో, సంతోష సంబరాలతో కుటుంబ సమేతంగా ఇరుముళ్ళు కట్టుకొని అయ్యప్పను స్మరిస్తూ,పాటలు పాడుతూ, పూలమాలతో ఇరుముళ్లను అలంక రించుకొని,మకర సంక్రాంతి జ్యోతి దర్శనానికి శబరిమలైకి పది మంది అయ్యప్ప స్వాములు ఘనంగా బయలు దేరి వెళ్లారు. గురుస్వాములు సూర్య ప్రకాష్, మధ్యబోయిన శ్రీనివాస్ స్వామి మాట్లాడుతూ..అయ్యప్ప స్వాములు, సుబ్రహ్మణ్యస్వామి అనుగ్రహం కొరకు 41 రోజులు కఠిన నియమాలు పాటిస్తూ,దీక్షా నియమాలు అనుసరిస్తూ, జపాలను ఆచరిస్తూ,సాయంత్ర సమయంలో అంగరంగ వైభవంగా పడిపూజలు ఘనంగా నిర్వహిస్తూ,కుజ గ్రహ అనుగ్రహ సిద్ధి కోసం, అయ్యప్పను ఆరాధిస్తూ,నిండు చలిలో సైతం,కఠినమైన నియమాలను ఆచరిస్తూ,భక్తిశ్రద్ధలతో అయ్యప్ప అనుగ్రహ సిద్ధి కోసం,కుటుంబ వృద్ధి కోసం,ఆయురారోగ్యాల కోసం,శని గ్రహ ముక్తి కోసం దీక్షను ఆచరించి, శబరిమలై లోని సంక్రాంతి రోజున



మకర జ్యోతిని దర్శించుకుని,ధనస్సు రాశిలోని సూర్యుని ఆశీర్వాదం పొంది, స్వాములం వెంట తీసుకువెళ్లిన శబరిమ లైలోని అయ్యప్ప స్వామికి ఇరుముళ్ళను సమర్పించుకొని, కుటుంబంలోని వ్యక్తులందరూ, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని కోరుకోవడం జరుగు తుందన్నారు.ఈ కార్యక్రమంలో గురు స్వామి సూర్య ప్రకాష్ ఆధ్వర్యంలో బ్యాంకు శ్రీను,రమేష్, రమేష్, అఖిల్, శ్రీను,ప్రదీప్, శ్రీకాంత్, సన్నీ లు పాల్గొన్నారు.

## అన్వేష్‌పై దేశద్రోహం కేసు నమోదు చేయాలి



**చురకలు విలేకరి, జగిత్యాల, డిసెంబర్ 31 :** హిందూ దేవి దేవతలపై అవమానకర వ్యాఖ్యల చేసిన యూట్యూబర్ అన్వేష్ పై దేశద్రోహం కేసు నమోదు చేయాలని భారత్ సురక్ష సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏసిఎస్ రాజు అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ నా అన్వేషణ అన్వేష్ అనే యూట్యూబర్ ఇటీవలే హిందూ దేవతలైన సీతాదేవి, ద్రౌపది మాతలపై అవమానకర వ్యాఖ్యలు చేశాడని, దేశాన్ని కించపర్చే విధంగా మాట్లాడటం జరిగిందని, ఈ విషయమై కేంద్ర ప్రభుత్వం స్పందించి అన్వేష్పౌ కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు చిట్ల గంగాధర్, సింగం గంగాధర్, గాదాసు భూమన్న, కొత్తకొండ బాలన్న, వెంకటరెడ్డి, శ్రీనివాస్, ప్రభాకర్, దుబ్బరాజం, నరేందర్, గంగారాం తదితరులు పాల్గొన్నారు.

## నూతన కార్యవర్గానికి సన్మానం



**చురకలు విలేకరి,జగిత్యాల,డిసెంబర్ 31 :** జగిత్యాల పట్టణ నూతన కార్యవర్గం ఇటీవలే ఎన్నిక కాగా బుధవారం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఎల్లాల రాజేందర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి శశిధర్ ఆధ్వర్యంలో నూతన కార్యవర్గ సభ్యులు మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్బంగా పట్టణంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నూతన కార్యవర్గాన్ని దాన వసంత సురేష్ శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు అల్లాల ఆనంద్ రావు,వోల్లెం మల్లేశం,దేవేందర్ నాయక్,శీలం ప్రవీణ్,గాజుల శ్రీనివాస్,ప్రతాప్,రాము,అనురాధ,వేణుమాధవ్ తదితరులు పాల్గొన్నారు.

## వాహనాలు ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలి



**చురకలు విలేకరి,ధర్మపురి,డిసెంబర్ 31 :** ప్రతి ఒక్క వాహనదారుడు వాహన పత్రాలు పొల్యూషన్, రిజిస్ట్రేషన్ కలిగి ఉండాలని అసిస్టెంట్ మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ షేక్ రియాజ్ అన్నారు.డిటిఓ ఆదేశాల మేరకు బుధవారం ధర్మపురి పట్టణంలో వాహనాల తనిఖీ చేశారు.సరైన ధ్రువీకరణ పత్రాలు ఇన్సూరెన్స్ లేని రెండు వాహనాలకు జరిమానా వేసి పోలీసులకు అప్పగించారు.

## ఉచిత ఉపాధి శిక్షణ కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం

**చురకలు విలేకరి, రాయికల్, డిసెంబర్ 31 :** ప్రతిమ ఫౌండేషన్, జిఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్,టాటా స్ట్రైవ్ సంయుక్తంగా బ్యాంకింగ్, సోలార్,ఏసీ టెక్నీషియన్,ఎలక్ట్రికల్ హౌస్ వైరింగ్,మహిళలకు టైలరింగ్, హోమ్ ఎయిడ్ హెల్త్,కంప్యూటర్ కోర్సుల్లో ఉచిత శిక్షణ అందిస్తున్నట్లు జిల్లా స్కిల్ కమిటీ సభ్యులు నాగిరెడ్డి రఘుపతి బుధవారం తెలిపారు.ఆసక్తిగల నిరుద్యోగ యువతీ,యువకులు ఈ నెల 5వ తేదీ లోపు 9963347142 నంబర్‌ను సంప్రదించి తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు.శిక్షణ సమయంలో ఉచిత భోజన,వసతి సౌకర్యాలు కూడా కల్పిస్తామని తెలిపారు.

# కల్లెడ చిన్నారులకు అండగా నిలిచిన మానవత్వం

**-సత్యసాయి సేవా సమితి సేవలు ఆదర్శనీయం**



**చురకలు ప్రతినిధి,జగిత్యాల, డిసెంబర్ 31 :** జగిత్యాల జిల్లా కల్లెడ గ్రామంలో తల్లిదండ్రులను కోల్పోయి అనాథలుగా మిగిలిన ముగ్గురు చిన్నారుల దుస్థితి ప్రతి ఒక్కరి హృదయాలను కదిలిస్తోంది.ఈ విషాద ఘటనపై స్పందించిన భగవాన్ శ్రీ సత్యసాయి సేవా సమితి,జగిత్యాల, మానవత్వానికి నిదర్శనంగా నిలుస్తూ ఆ చిన్నారులకు భరోసా కల్పించింది. ప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధుల ద్వారా విషయం తెలుసుకున్న సత్య సాయి సేవా సమితి సభ్యులు వెంటనే కల్లెడ గ్రామానికి చేరుకొని,పిల్లల పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించారు .గ్రామ మాజీ సర్పంచ్ గంగాధర్ను సంప్రదించి పూర్తి వివరాలు తెలుసు కున్న అనంతరం,ప్రస్తుతం వృద్ధులైన అమ్మమ్మ, తాతయ్య పిల్లలను చూసుకుంటున్నారని గుర్తించారు. గ్రామ పెద్దలు, బంధువులు కలిసి త్వరలోనే పిల్లలను ప్రభుత్వ హాస్టల్లో చేర్పడంతో పాటు వారి పేరుతో బ్యాంకు ఖాతా ప్రారంభించే ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ పరిస్థితిని గమనించిన భగవాన్ శ్రీ సత్యసాయి సేవా సమితి వెంటనే స్పందించి,భక్తుల సహకారంతో తక్షణ సాయం అందించింది. ఒక నెలకు సరిపడే 25 కిలోల బియ్యం, నిత్యావసర సరుకులు, పిల్లలకు అవసరమైన స్నాక్స్, దుప్పట్లు అందజేశారు.అంతేకాకుండా పిల్లల చదువు బాధ్యతను కూడా సంస్థ స్వీకరిస్తుందని హామీ ఇచ్చారు. ఇప్పటికే భక్తుల సహకారంతో సమకూరిన సుమారు రూ.35 వేల మొత్తాన్ని పిల్లల పేరున బ్యాంకు ఖాతా తెరిచి ఎఫ్డీ రూపంలో భద్రపరచనున్నట్లు తెలిపారు. ఈ సేవా కార్యక్రమానికి అనేక మంది దాతలు స్పందించి తమ వంతు సహకారాన్ని అందించారు. పలువురు దాతలు స్పందించి తమ వంతుగా సహాయాన్ని అందించారు. జగిత్యాలకు చెందిన ప్రముఖ పిల్లల వైద్యులు, అరుణ హాస్పిటల్ అధినేత డాక్టర్ ఎల్లాల శ్రీనివాస్ రెడ్డి తక్షణమే స్పందించి తన ఆసుపత్రి సిబ్బందిని గ్రామానికి పంపించి పిల్లల ఆరోగ్య పరిస్థితిని పరిశీలింపజేశారు. అవసర మైన నిత్యావసరాలు అందించడంతో పాటు, భవిష్యత్తులో కూడా వైద్య సహాయం అందిస్తామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో శ్రీ సత్య సాయి సేవా సమితి కన్వీనర్ బట్టు రాజేందర్, ఉత్తూరి గంగాధర్, ఠాకూర్ నారాయణ్ సింగ్, పిప్పరి రాజేందర్, వంగల లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

# మహిళా అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి

**-మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు టి.విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి**



**చురకలు విలేకరి, ధర్మపురి, డిసెంబర్ 31 :** మహిళా అభ్యున్నతికి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి అన్నారు.మహిళా కాంగ్రెస్ జాతీయ అధ్యక్షురాలు అల్క లంబా,రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీతా రావుల ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లాలోని ధర్మపురి పట్టణ కేంద్రంలో మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో వారీ మహిళా ఆరోగ్య సంకల్పం ప్రియదర్శిని ఉడాన్ (సానిటరీ న్యాప్ కిన్) కార్యక్రమంలో భాగంగా మహిళలకు న్యాప్ కిన్స్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షురాలు'విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ నారీ న్యాయ్ కార్యక్రమం ద్వారా మహిళా ఆరోగ్యం, సంక్షేమం, అభివృద్ధి దిశగా కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగుతుందన్నారు. రాష్ట్రంలో మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతా రావు నాయకత్వంలో దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో తెలంగాణ మహిళా కాంగ్రెస్ నిలిచిందన్నారు. ఇలా దేశంలో మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో చేపట్టిన సభ్యత్వం ద్వారా వచ్చిన నిధులను సద్వినియోగం చేసేందుకు ఉడాన్ ప్రియదర్శిని కార్యక్రమం ద్వారా న్యాప్ కిన్ లను పంపిణీ చేసినట్టు తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక మహిళా సంక్షేమానికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందన్నారు. ప్రతి పథకాన్ని మహిళా పేరు పైన ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఘనత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డికే దక్కిందన్నారు. రాష్ట్రం లో కోటి మంది మహిళలను కోటి శ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందని తెలిపారు, జిల్లాలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్,మాజీ మంత్రి జీవన్ రెడ్డి,డీసీసీ అధ్యక్షులు గాజెంగి నందయ్య సహకారంతో జిల్లాలో మహిళా కాంగ్రెస్ పటిష్టత దిశగా సమిష్టిగా ముందుకెళ్తామన్నారు. ప్రజలు ముఖ్యంగా మహిళా లోకం కాంగ్రెస్ పార్టీని ప్రభుత్వాన్ని ఆదరించి, ఆశీర్వ దించాలన్నారు.ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ బాధ్యులు నాగ లక్ష్మీ, సంతోషి,మనుత,అనిత,అలిశెట్టి సుమత మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీలో పెన్షనర్ల బకాయిల విడుదల ప్రకటించాలి

**టీ.పీ.సి.ఏ.రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్**




**చురకలు విలేకరి, జగిత్యాల, డిసెంబర్ 31 :** అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా మేనిఫెస్టోలో పెన్షనర్లకు ఇచ్చిన హామీల మేరకు పెండింగ్ బకాయిల విడుదల,పీ.ఆర్.సి.మంజూరు అసెంబ్లీలో ప్రకటించాలని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్ డిమాండ్ చేశారు.బుధవారం టీ.పీ.సి.ఏ.ఆధ్వర్యంలో జాతీయ పెన్షనర్ల పక్షోత్సవాలు నిర్వహిస్తున్న సందర్భంగా అసోసియేషన్ కార్యాలయంలో జిల్లాలో ఉద్యోగ విరమణ పొందిన 24 మంది ఉద్యోగులను హరి అశోక్ కుమార్ చేతుల మీదుగా ఘనంగా పట్టు శాలువలు కప్పి, మెమెంటోలు,డైరీలను అందించి సన్మానించారు.అనంతరం 2025 సంవత్సరంకు వీడ్కోలు,2026 సంవత్సరంకు స్వాగతం వేడుకలతో పాటు పెన్షనర్ల జిల్లా సంయుక్త కార్యదర్శి ఎమ్.డి.ఇక్బాల్ 70 వ జన్మదిన వేడుకలు,జాతీయ పెన్షనర్ల పక్షోత్సావాలు నిర్వహించారు.ఈ సందర్భంగా హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ 2024 ఏప్రిల్ 1 నుంచి రిటైర్మెంట్ అయిన వారికి ఇంకా అందని ప్రయోజనాలు,పెండింగ్ బకాయిలు వెంటనే క్లియర్ చేయాలని, పాత పెన్షన్ పథకం పునరుద్ధరించాలని ,మెరుగైన ఫిట్మెంట్తో పీ ఆర్.సీ. మంజూరు చేయాలని, ఈ.హెచ్.ఎస్. పథకంను అమలుచేయాలని డిమాండ్ చేశారు.బెనిఫిట్స్ రాక 39 మంది రిటైర్డ్ ఉద్యోగులు చనిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. వృద్ధాప్యంలో పెన్షనర్లు పోరుబాట పట్టకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.. ఉద్యోగుల,పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి టీ.ఈ.జీ.జేఏసీ రాష్ట్ర చైర్మన్ మారం జగదీశ్వర్ చేస్తున్న కృషికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పి.సి.హన్మంత రెడ్డి,రిటైర్డ్ జిల్లా అటవీ శాఖాధికారి పూసాల అశోక్ రావు,కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథము, ఉపాధ్యక్షులు వెల్ముల ప్రకాష్ రావు,కె.సత్యనారాయణ, ఎమ్.డి. యాకుబ్,ఆర్గనైజింగ్ కార్యదర్శులు సయ్యద్ యూసుఫ్, విజయలక్ష్మి, బొబ్బాటి కరుణ,కట్ట గంగాధర్,నాయిని సంజీవ రావు,,దిండిగాల విఠల్, కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం,మెట్ పల్లి అధ్యక్షుడు కుందేళ్ల మురళి,రాయికల్ అధ్యక్షుడు ఏనుగంటి రాములు,మల్యాల అధ్యక్షుడు ఎమ్.డి.యాకూబ్,కార్యదర్శి వీరారెడ్డి, జిల్లా,డివిజన్,వివిధ మండల యూనిట్ల ప్రతినిధులు పాల్గొన్నారు.

## పిఆర్టీయు

# న్యూ ఇయర్ క్యాలండర్ ఆవిష్కరణ



**చురకలు,విలేఖరి,వెల్గటూర్,డిసెంబర్ 31 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల పిఆర్టీయు టి ఎస్ శాఖ ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ 2026నుబుధవారం మండలవిద్యాధికారి బి.ప్రభాకర్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా మండల అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ లు మాట్లాడుతూ ఇన్ సర్వీస్ లోని టీచర్లకు టెట్ నుండి మినహా యింపు ఇచ్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్య తీసుకోవాలని,పెండింగ్ డిఏ లు పిఆర్సి వెంటనే ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో జెడ్పి ఎచ్ ఎస్ వెల్గటూర్ ఇంచార్జ్ ప్రధాన ఉపాధ్యాయులు యాలం కొండల్ రెడ్డి ,ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు అనిల్,పిఆర్టీయు మండల,రాష్ట్ర బాధ్యులు పాల్గొన్నారు.

# గ్రామ సమస్యల పరిష్కారానికి కృషి



**చురకలు విలేకరి,మెట్పల్లి రూరల్, డిసెంబర్ 31 :** మెట్పల్లి మండల జగ్గాసాగర్ గ్రామపంచాయతీ ఆవరణలో గ్రామ సర్పంచ్ పుల్ల సాయిగౌడ్ జగన్ అధ్యక్షతన బుధవారం గ్రామసభ నిర్వహించారు.ఈ మేరకు గ్రామ పలు సమస్యలపై చర్చించారు అందరి సహకారం తో గ్రామంలోని అన్ని సమస్యలను పరిష్కరిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సురేష్, మండల వైద్యాధికారి అంజిత్ రెడ్డి, ఎంఈఓ చంద్రశేఖర్,ఉప సర్పంచ్ చిన్నయ్య, కార్యదర్శి ప్రశాంత్, వార్డు సభ్యులు,అంగన్వాడి కార్యకర్తలు, ఆశావర్కర్లు మహిళా సంఘం సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నిబంధనలను తప్పక పాటించాలి

**-జగిత్యాల టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్**



**చురకలు విలేకరి,జగిత్యాల,డిసెంబర్ 31 :** ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలను తప్పక పాటించాలని జగిత్యాల టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్ అన్నారు. బుధవారం పట్టణంలోని శ్రీకృష్ణవేణి టాలెంట్ స్కూల్లో రోడ్డు భద్రత నియమావళిపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ కరుణాకర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు నివారించడానికి ట్రాఫిక్ నియమాలు పాటించాలని, సీట్ బెల్ట్, ధరించాలని హెల్మెట్, ధరించడం మద్యం సేవించి వాహనం నడపవద్దన్నారు. అతివేగంగా వాహనం నడపకూడదని, సిగ్నల్స్ పాటించాలన్నారు. అనంతరం ట్రాఫిక్ ఎస్ఐ మల్లేశం మాట్లాడుతూ విద్యార్థులు విద్యార్థి దశ నుండి ట్రాఫిక్ నియమాల పట్ల అవగాహన పెంచుకోవాలని, ట్రాఫిక్ సిగ్నల్స్ గురించి వివరించారు. అంతేకాకుండా రాబోయే రోజుల్లో మంచి పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రవీందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ జ్యోతి, ఫెరోజ్, జానకిరామ్, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఇన్ సర్వీస్ టీచర్లను టెట్ నుండి మినహాయించాలి



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, డిసెంబర్ 31 :** 2010 ఏడాదికి ముందు నియామకం నియామకమైన ఉపాధ్యాయులు టెట్ అర్హత లేకపోవడంతో సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం 2010కు ముందు నియామకమైన ఉపాధ్యాయులకు విద్య హక్కు చట్టంలోని సెక్షన్ 23 ను సవరిస్తూ టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని సెఆర్ యు టిఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయిని పెల్లి ఆనంద్ రావు, యాల్ల అమర్నాథ్ రెడ్డి అన్నారు. బుధవారం గొల్లపల్లి మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇబ్రహీంనగర్ పాఠశాలలో పనిచేయచు ఈరోజు ఉద్యోగ విరమణ పొందుతున్న భూదారపు జనార్ధన్ స్కూల్ అసిస్టెంట్ సోషల్ పదవి విరమణ సన్మాన మహోత్సవానికి హజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సెప్టెంబర్1 తేదీన సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ఐదు సంవత్సరాల పైబడి ఉన్న ఉపాధ్యాయులకు, ఐదు సంవత్సరాల లోపల సర్వీసు ఉన్న ఉపాధ్యాయులకు పదోన్నతి పొందాలంటే తప్పనిసరిగా టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ పాస్ కావాలని ఆదేశాలు జారీ చేశారని, విద్యా హక్కు చట్టం 2009 తేదీ 23-8-2010 నుండి దేశవ్యాప్తంగా అమల్లోకి వచ్చిందని, విద్యాహక్కు చట్టం 2009 ప్రకారం 2010 తర్వాత నియామకమైన ఉపాధ్యాయులందరూ టెట్ అర్హత కలిగి ఉన్నారన్నారు. 2010 కు ముందు నియామకమైన ఉపాధ్యాయులకు ఈ మినహాయింపు వల్ల రాష్ట్ర వ్యాప్తంగా 40,000 మంది ఉపాధ్యాయులు, దేశవ్యాప్తంగా 25 లక్షల మంది ఉపాధ్యాయులకు న్యాయం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా జనార్ధన్ సేవలను కొనియాడి జనంతరం జనార్దన్ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శోభన్, ఉప సర్పంచ్ కవిత రాజేందర్ రెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ గంగమ్మ, మండల విద్యాధికారి చెరుకు రాజన్న, పి.ఆర్ టియుటిఎస్ జిల్లా మహిళా అసోసియేట్ అధ్యక్షురాలు ప్రశాంతి, మండల బాధ్యులు శ్రీనివాస్, దేవేందర్, రవీందర్, నర్సింగ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బండలింగంపల్లి ఆటోయూనియన్ అధ్యక్షులుగా చింతకుల పర్శరాములు



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట డిసెంబర్ 31 :** ఎల్లారెడ్డిపేట మండలం బండలింగంపల్లి ఆటోయూనియన్ నూతన అధ్యక్షులుగా చింతకుల పర్శరాములు (జిపు) ఏకగ్రీవంగా బుధవారం ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా : కంచర్ల బాలయ్య రైటర్ గా :కొత్తపల్లి జాన్ (నర్సింలు) క్యాషియర్‌గా : బాలరాజు రమేష్‌లు ఎన్నికయ్యారు.

## పాఠశాలకు దాస్ సేవా సమితి బెంచీలు వితరణ



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ డిసెంబర్ 31 :** పెద్దపల్లి మండలం నిమ్మనపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థుల సౌకర్యార్థం దాస్ సేవా సమితి ఆధ్వర్యంలో బెంచీలు వితరణ చేశారు. విద్యార్థులకు కూర్చోవడానికి బెంచీలు లేక ఇబ్బంది పడుతున్నారని ఉపాధ్యాయులు దాస్ సేవ సమితికి వివరించారు. దీనికి స్పందించిన దాస్ సేవా సమితి స్వఛరేద సంస్థ, డిల్లీ పబ్లిక్ స్కూల్, పల్లవి స్కూల్స్ సీఈఓ మల్కా యశస్వి సహకారంతో ఒక లక్ష 30 వేల రూపాయల విలువ గల 25 బెంచీలను బుధవారం పాఠశాల విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వేల్పుల రమేష్, ఉపాద్యాయులు, గ్రామస్థులు, దాస్ సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

### పార్టీకి వ్యతిరేకంగా పనిచేసిన వారిపై

# క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలి

**-జిల్లా రాష్ట్ర కమీటీ అధ్యక్షులకు ఫిర్యాదు**





**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట, డిసెంబర్ 31 :** ఎల్లారెడ్డిపేట మండలంలో ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా పని చేసిన వారిని గుర్తించి వారిపై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడుకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ లకు ఎల్లారెడ్డిపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి ఫిర్యాదు చేశారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంతో పాటు మండల వ్యాప్తంగా ఏఏ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులకు వ్యతిరేకంగా పనిచేసినారో వారిపేర్లను లిఖిత పూర్వకంగా ఆయన ఫిర్యాదు చేశారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్‌కు, సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డికి, ప్రదేష్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్‌కు కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్‌లకు పిర్యాదు చేశారు. కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులకు వ్యతిరేకంగా పనిచేసిన నాయకుల పై తీవ్ర ఆరోపణలు రావడం తీవ్ర ఒత్తిడి పెరగడంతో మండల కాంగ్రెస్ పార్టీ కమిటీ చర్యలకు ఉపక్రమించింది. రాష్ట్ర జిల్లా బాధ్యులు ఈ పిర్యాదులను సిరియస్‌గా పరిగణలోకి తీసుకొని పార్టీకి వ్యతిరేకం గా పనిచేసిన వారిని సస్పెండ్ చేయాలనే నిర్ణయంతో ఉందని తెలుస్తోంది.

# హనీ ట్రాప్ ముఠా అరెస్టు

**-పోలీసుల అదుపులో ముగ్గురు నిందితులు పరారీలో మరో ముగ్గురు నిందితులు**

**-వివరాలు వెల్లడించిన మెట్ పల్లి సీఐ అనిల్ కుమార్**




**చురకలు విలేకరి,మెట్‌పల్లి, డిసెంబర్ 31 :** అమాయక వ్యక్తులను, ధనవంతులను లక్ష్యంగా చేసుకొని మహిళలతో వల వేసి ఏకాంతంగా ఉన్న సమయంలో నగ్న విడియోలు, ఫోటోలు తీసి బెదిరింపులకు పాల్పడి లక్షల్లో వసూళ్లకు పాల్పడుతున్న హనీ ట్రాప్ ముఠాను అరెస్టు చేసి రిమాండ్కు తరలించినట్లు మెట్ పల్లి సీఐ అనిల్ కుమార్ తెలిపారు. బుధవారం మెట్ పల్లి పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మెట్పల్లి పట్టణంలోని దుబ్బవాడకు చెందిన కోరుట్ల రాజ్ కుమార్ పై గతంలో అనేక కేసులు నమోదు కావడంతో రౌడీషీట్ ఓపెన్ చేశామని,సులభంగా డబ్బు సంపాదిం చాలనే ఉద్దేశ్యంతో రాజు భర్తకు దూరంగా ఉంటున్న బలుమూరి స్వప్న అనే మహిళతో కలసి బట్టు రాజశేఖర్, సుంకెటి వినోద్, పులి అరుణ్, మాగని దేవనర్సయ్యలతో ఓ ముఠాగా ఏర్పడ్డారని తెలిపారు. పట్టణంలోని హనుమాన్ నగర్లో ఓ గదిని అద్దెకు తీసుకొని మహిళల పట్ల బలహీనత ఉన్న ధనవంతుల ఫోన్ నంబర్లు సేకరించి స్వప్న వారితో కవ్వించి మాట్లాడుతూ తన గదికి రప్పించేదని, బాధితులు లోపలికి వెళ్లి నగ్నంగా ఉన్న సమయంలో విడియోలు తీసి సోషల్ మీడియాలో పెడుతామని బెదిరింపులకు పాల్పడే వారని తెలిపారు. ఇప్పటికే ఈ ముఠా పలువురిని బ్లాక్ మెయిల్ చేసినట్లు విచారణలో వెల్లడైనట్లు తెలిపారు. మెట్పల్లి పట్టణానికి చెందిన ఓ వ్యాపారిని టార్గెట్ చేసి ఈ ముఠా ఈ నెల 28న పథకం ప్రకారం గదికి పిలిపించి నగ్న విడియోలు తీశారు. వీడియోలు బయటకు రాకుండా ఉండాలంటే రూ.10లక్షలు ఇవ్వాలని లేదంటే చంపేస్తామని బెదిరింపులకు గురి చేయడంతో బాధిత వ్యాపారి పోలీసులను ఆశ్రయించినట్లు తెలిపారు. బుధవారం నిందితులైన కోరుట్ల రాజ్కుమార్, మాగని దేవానర్సయ్య, బలుమూరి స్వప్నలను అదుపులోకి తీసుకొని రిమాండ్ కు తరలించామని, మరో ముగ్గురు నిందితులైన బట్టు రాజశేఖర్, సుంకెటి వినోద్, పులి అరుణ్ లు పరారీలో ఉన్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో మెట్పల్లి ఎస్ఐ సబ్బా కిరణ్ కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## చట్టాలపై ప్రతి ఒక్కరికీ అవగాహన కల్గి ఉండాలి




**చురకలు విలేకరి, మల్లాపూర్, డిసెంబర్ 31 :** సమాజంలోని పౌరులందరూ తమ హక్కులను పొందాలని ఆర్ఐ రాజేష్ పేర్కొన్నారు. మండలంలోని సిరిపూర్ గ్రామంలో పౌరహక్కుల దినోత్సవం సందరరేగా అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రతి పౌరుడు తమ హక్కులను వినియోగించుకోవడంతో పాటు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పెంట సౌజన్య, శ్రీనివాస్, ఉప సర్పంచ్ సోమ నాగర్జున్ రెడ్డి, జూనియర్ సహాయకులు కైలాస్, పంచాయతీ కార్యదర్శిగా రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలతో జీవితాలను నాశనం చేసుకోవద్దు

**-కరీంనగర్ సీపీ గౌష్ ఆలం**
**-యువత లక్ష్యం దిశగా సాగాలి, వ్యసనాలకు బానిస కావద్దు**
**-ఆరోగ్యం కోల్పోతే అన్నీ కోల్పోయినట్లే**
**-సోషల్ మీడియా వాడకంపై అప్రమత్తంగా ఉండాలి**
**-ఎస్.ఆర్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో అవగాహన సదస్సు**



**చురకలు విలేకరి,తిమ్మాపూర్, డిసెంబర్ 31 :** మత్తు పదార్థాల వ్యసనంతో బంగారు భవిష్యత్తు ఉన్న యువత తమ జీవితాలను అంధకారం చేసుకుంటున్నారని కరీంనగర్ పోలీస్ కమిషనర్ (సీపీ) గౌస్ ఆలం ఆందోళన వ్యక్తం చేశారు. బుధవారం అలుగునూరులోని ఎస్.ఆర్ విద్యాసంస్థల ఆవరణలో ఎస్.ఆర్ విద్యాసంస్థల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన "మత్తు పదార్థాలు - యువతపై దుష్ప్రభావాలు" అనే అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి సీపీ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు:

**చెడు సావాసాలకు దూరంగా ఉండాలి:**

16 నుండి 20 ఏళ్ల వయసు విద్యార్థి దశలో అత్యంత కీలకమని, ఈ సమయంలోనే చాలామంది చెడు సావాసాల వల్ల పెడదారి పడుతున్నారని సీపీ పేర్కొన్నారు. తొలుత సరదాగా మొదలై, ఆపై వ్యసనంగా మారే క్రమంలో స్నేహితుల పాత్ర ఎక్కువగా ఉంటుందని, అలాంటి వారిని గుర్తించి వెంటనే దూరం పెట్టాలని సూచించారు. ఎవరైనా మత్తు పదార్థాలకు అలవాటు పడితే వెంటనే తల్లిదండ్రులకు లేదా పోలీసులకు సమాచారం అందించాలని పిలుపునిచ్చారు.

**ఒత్తిడికి లోనైతే ఆటలు, సంగీతం వైపు మళ్లండి:**

చదువుల ఒత్తిడి సహజమని, దాని నుండి ఉపశమనం పొందేందుకు మత్తు పదార్థాలను ఆశ్రయించవద్దని ఆయన కోరారు. ఒత్తిడి అనిపిస్తే క్రీడలు, సంగీతం వంటి సృజనాత్మక రంగాల వైపు దృష్టి సారించాలని, శారీరక దృఢత్వం కోసం ఆటలు ఆడాలని సూచించారు.

**సోషల్ మీడియా - కొత్త వ్యసనం:**

ప్రస్తుత కాలంలో సోషల్ మీడియా కూడా ఒక ప్రమాదకరమైన వ్యసనంగా మారుతోందని సీపీ హెచ్చరించారు. "మీరు రోజుకు అరగంట కంటే ఎక్కువ సమయం రీల్స్ చూస్తున్నారంటే, మీరు దానికి బానిసైనట్లే" అని స్పష్టం చేశారు. అలాగే సినిమాల్లో విలన్లను హీరోలుగా చూపే పాత్రలను ఆదర్శంగా తీసుకోవద్దని, అవి యువతను తప్పుదోవ పట్టిస్తాయని హితవు పలికారు.

**తల్లిదండ్రుల ఆశలను వమ్ము చేయవద్దు:**

ఎస్సార్ కాలేజీ జోనల్ ఇన్‌ఛార్జ్ తిరుపతి మాట్లాడుతూ, లక్ష్యం కోసం శ్రమించే విద్యార్థులకు వ్యసనాలు స్పీడ్ బ్రేకర్ల వంటివని అన్నారు. క్రమశిక్షణతో ఉంటేనే తల్లిదండ్రుల కలలను నిజం చేయగలరని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ సీఐ సదన్ కుమార్, ఎస్సై శ్రీకాంత్, ఎస్సార్ కాలేజీ సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులు మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేశారు.

# హాకీలో "నూరిన్" మెరిసెన్

**-జాతీయ స్థాయి హాకీ పోటీలకు ఎంపికైన హుజురాబాద్ విద్యార్థిని**
**-నూరిన్‌కు అభినందనల వెల్లువ**




**(కోరెం సుధాకర్ రెడ్డి, చురకలు ప్రతినిధి, హుజురాబాద్) :** హాకీలో పేరు ప్రఖ్యాతులు ఉన్న హుజురాబాద్ పట్టణానికి చెందిన టిజిఎస్ ఆర్టీసీ ఉద్యోగి మహమ్మద్ మౌలానా, మహెమూదాబి దంపతుల కుమార్తె మహమ్మద్ నూరిన్ జాతీయ స్థాయి అండర్ 14 జట్టుకు హాకీకి ఎంపికైంది. నూరిన్ చిన్నప్పటినుండి హాకీలో ఆసక్తి కలిగిఉంది. నూరిన్ ది కూడా క్రీడాకారుల కుటుంబమే. ఆమె తాత ఖాదర్ మియా ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగి, బాబాయ్ మహమ్మద్ అజర్, తండ్రి మౌలానా అందరూ హుజురాబాద్ లో క్రీడాకారులే. హుజురాబాద్ హాకీ గ్రౌండ్ లోనే తన శిక్షణ తీసుకుంది. కోచ్లు శ్యామ్, రవి కుమార్, శ్రీనివాస్ నూరిన్ కు హాకీలో తర్ఫీదునిచ్చారు. కోచ్ లతో పాటు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రోత్సహించారు. నూరిన్ స్థానిక మాంటిస్సోరి పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతూనే.. క్రీడల్లోనూ విశేషంగా రాణిస్తోంది. ఇటీవల వనపర్తిలో జరిగిన అండర్ 14 హాకీ జట్టులో కరీంనగర్ జట్టు తరపున ఆడి తన ప్రతిభతో అందరిని కట్టిపడేసింది. తాజాగా మధ్యప్రదేశ్ గ్వాలియర్ లో జరిగే జాతీయ స్థాయి అండర్ 14 హాకీ పోటీల్లో తెలంగాణ జట్టు తరపున పాల్గొనేందుకు తరలివెళ్ళింది. జాతీయ స్థాయిలోనూ నూరిన్ రాణించాలని పలువురు ఆకాంక్షిస్తున్నారు. కాగా జాతీయ స్థాయి హాకీ పోటీలకు ఎంపికైన నూరిన్ ను కేంద్ర మంత్రి బండి సంజయ్, ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, కాంగ్రెస్ నేత ప్రణవ్ బాబు, స్థానిక క్రీడాభిమానులు బండ శ్రీనివాస్, వడ్లూరి విజయ్ కుమార్, తోట రాజేంద్ర ప్రసాద్, గందె రాధికా శ్రీనివాస్, కొలిపాక శ్రీనివాస్, ఆర్కే రమేష్, తాళ్లపల్లి శ్రీనివాస్, వర్ధినిని రవీందర్ రావు, విడపు రాజు, చింత శ్రీనివాస్, కట్కూరి మల్లారెడ్డి, చందా గాంధీ, పంజాల కళాధర్, పైళ్ల వెంకట్ రెడ్డి, చింత శ్రీనివాస్, పోరెడ్డి శంతన్ రెడ్డి, పీఈటీ సొల్లు సారయ్య, కొన్ని రాజిరెడ్డి, పాత్రికేయులు ఆవునూరి సమ్మయ్య, కాయిత రాములు, కామని రవీందర్, అల్లి నరేందర్, కేశిరెడ్డి నర్సింహా రెడ్డి, తిరునగరి ఆంజనేయస్వామి, కుడికాల సురేష్ బాబు, గడ్డం రాజిరెడ్డి, గడ్డం ధర్మారెడ్డి, గడ్డం హర్షవర్ధన్, జడల మహేష్, మండల యాదగిరి, బాపురావు, కొండల్ రెడ్డి పలువురు అభినందించారు.

## ప్రజలందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు

**-సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 31 :** ఈ నూతన సంవత్సరంలో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవించాలని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఒక ప్రకటనలో ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలందరూ అభివృద్ధితో పాటు సంక్షేమ పథకాలను పొందుతున్న క్రమంలో రాబోయే రోజుల్లో మరింత నూతన ఉత్సాహంతో ముందుకు సాగుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి అండగా ఉండాలని కోరుకుంటు న్నానని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.

## నూతన సంవత్సరంలో ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలి

**-రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ డిసెంబర్ 31 :** మంథని నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలి అని మంథని నియోజకవర్గ ప్రజలకు ఆంగ్లవాది నూతన సంవత్సర శుభాకాంక్షలు అని తెలంగాణ ఐటి, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ తెలిపారు. బుధవారం మంత్రి శ్రీధర్ బాబును అన్నారు. మంథని నియోజకవర్గ ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని ఆయన సూచించారు. పాత సంవత్సరపు జ్ఞాపకాలు పదిలంగా ఉంచుకొని, నూతన సంవత్సరంలో కొత్త లక్ష్యాలను ఏర్పరచుకొని వాటిని సహకారం చేసుకునే దిశగా ముందుకు సాగాలని ఆయన తెలిపారు. నూతన సంవత్సరంలో అన్ని వర్గాల వారి అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక కార్యచరణ రూపొందించిందని ఆయన తెలిపారు.

## మాజీ సిఎంను కలిసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాశం దేవరెడ్డి



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట డిసెంబర్ 31 :** ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లి బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాశం దేవరెడ్డి తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కలిసి ముందస్తు 2026 నూతన సంవత్సరాది శుభాకాంక్షలు తెలిపారు.

# ఆరు తడులకు మూడు నెలలు నీరు

**-రోజూ 5000 క్యూసెక్కులు నీరు విడుదల చేసిన ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి**



**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ డిసెంబర్ 31 :** దిగువ మానేరు డ్యామ్ నుండి కాకతీయ కాలవకు మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ నీరు విడుదల చేశారు. బుధవారం ఎల్ఎండీ హెడ్ రెగ్యులేటర్ వద్ద సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, ఎస్సారెస్పీ అధికారులతో కలిసి ఆయన స్విచ్ఛాన్ చేసి నీటి కాలువలోకి విడుదల చేశారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ లోయర్ మానేరు డ్యామ్ కింద గల సాగులో ఉన్న ఆయకట్టు రబీ(యాసంగి) పంటలకు సాగునీరందించాలనే ఉద్దేశంతోనే కాకతీయ కాలువకు నీటిని విడుదల చేస్తున్నామన్నారు. 3,04,875 ఎకరాల్లో ఐడీ పంటలు,3,85,820 ఎకరాల్లో తడి పంటలు వెరసి 6,90,695 ఎకరాల ఆయకట్టుకు 45.175 టీఎంసీల నీటి అవసరమని ప్రభుత్వం అంచనా వేసిందన్నారు. అందులో భాగంగానే ఇవాల్టి నుంచి మార్చి మాసాంతం వరకు ప్రతి రోజు 5000క్యూసెక్కుల చొప్పున నీరు విడుదల చేస్తామన్నారు. ఎల్ఎండీ నుంచి విడుదల చేస్తున్న నీరు మూడు జోన్లలో పరిధిలోని ఆయకట్టుకు సాగునీరందుతుందన్నారు. 1వ జోన్ పరిధిలో కరీనగర్ నుంచి మానకొండూర్, హుజూరాబాద్, పరకాల, భూపాలపల్లి, నర్సంపేట, డోర్నకల్, మహబూబాబాద్, వర్ధన్నపేట మండల్లోని 3,51,541 ఎకరాలకు, 2వ జోన్ పరిధిలో వర్ధన్నపేట నుంచి పాలకుర్తి, డోర్నకల్, పాలేరు, మధిర, తుంగతుర్తి, సూర్యాపేట, కోదాడ మండలాల్లో 3,39,154 ఎకరాలకు నీరందుతుందని ఎమ్మెల్యే వివరించారు. సమానంగా నీటి పంపిణీ కోసం ఆన్ , ఆఫ్ విధానం ద్వారా ఆరు తడులకు 90 రోజులపాటు నీరందిస్తామని ఆయన చెప్పారు. కాకతీయ కాలువ ఆయకట్టు రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సారెస్పీ పర్యవేక్షక ఇంజినీర్ పి.రమేశ్, కార్యనిర్వాహక ఇంజినీర్లు ఈ.సదయ్య, సంజన, కిరణ్ కుమార్, డీఈ డి.శ్రీనివాస్, ఏఈలు వంశీధర్, వెంకటేశ్, తిమ్మాపూర్ తహసీల్దార్ కర్ర శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాసరావు, మోరపల్లి రమణారెడ్డి,గోపు మల్లారెడ్డి, మామిడి అనిల్ కుమార్, కొత్త తిరుపతిరెడ్డి, చింతల లక్ష్మారెడ్డి, గొట్టెముక్కుల సంపత్ రెడ్డి, కొమ్మెర రవీందర్ రెడ్డి, రామిడి శ్రీనివాస్ రెడ్డి, ద్యావ శ్రీనివాస్ రెడ్డి, సమద్, నాగిశెట్టి రాజయ్య, దూలం వీరస్వామి, వాల అంజుత్ రావు, ఎల్లారెడ్డి, బక్కారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కొండాపూర్‌లో రూ. 1,000 కోట్ల పెట్టుబడితో నూతన పరిశ్రమలు

**-ఐటి, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ డిసెంబర్ 31 :** మెదక్ జిల్లా కొండాపూర్ ఇండస్ట్రియల్ పార్కులో వెయ్యి కోట్ల పెట్టుబడితో నిర్మాణాలు పూర్తి చేసుకున్న పరిశ్రమలు ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయని ఐటీ, పరిశ్రమల మంత్రి శ్రీధర్ బాబు వెల్లడించారు. బుధవారం సాయంత్రం సచివాలయంలో తనను కలిసిన కొండాపూర్ పారిశ్రామికవేత్తల సంఘం ప్రతినిధులతో శ్రీధర్ బాబు బేటీ అయ్యారు. సమావేశంలో టిజిఐఐసి ఎండీ శశాంక ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఇండస్ట్రియల్ పార్కులో మొత్తం 64 పరిశ్రమలు ఏర్పాటు కానున్నాయి. ఇందులో 36 పరిశ్రమలు నిర్మాణాలు పూర్తి చేసుకుని కార్యకలాపాలు మొదలు పెట్టడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకున్నాయని శ్రీధర్ బాబు చెప్పారు. ఇవి ప్రారంభమైతే 5 వేల మంది యువతకు తక్షణం ఉద్యోగాలు లభిస్తాయని వివరించారు. మరో నెల రోజుల్లోగా విద్యుత్తు సంబంధిత సమస్యలన్నిటిని పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఇండస్ట్రియల్ పార్కును జాతీయ రహదారితో కలిపే అప్రోచ్ రోడ్డును త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. సాధ్యమైనంత త్వరలో అన్ని పరిశ్రమలు ఉత్పాదన మొదలు పెట్టేలా మౌలిక సదుపాయాల పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. సమావేశంలో ప్రభుత్వ పెట్టుబడుల విభాగం డైరెక్టర్ మధుసూదన్, పరిశ్రమల యజమానుల సంఘం అధ్యక్షుడు కె.శ్రవణ్ కుమార్, ఉపాధ్యక్షుడు ఎం. శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి సుబ్రమణ్యం, సంయుక్త కార్యదర్శి ఎ.సాంబశివరావు, ట్రెజరర్ సిహెచ్. అశోక్ కుమార్, కార్యవర్గ సభ్యులు సత్యనారాయణ స్వామి, ఎ.వి.రమణ, నవనీత్ జైన్, సంతోష్ కుమార్, కెవిఆర్. సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి ప్రధాతను విమర్శిస్తే ప్రజలు తరిమి కొడతారు

**-ప్రజల మనిషి శ్రీధర్ బాబు కాబట్టే ఐదుసార్లు గెలిచారు**

**-కాంగ్రెస్ నేతలు వస్తీకరణ**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ డిసెంబర్ 31 :** మంథని నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత ప్రజల ఆరాధ్య దైవం రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబును విమర్శిస్తే ప్రజలు తరిమి కొడతారని కాంగ్రెస్ నాయకులు హెచ్చరించారు. తెలంగాణ ఐటి,పరిశ్రమల,శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి శ్రీను బాబులను విమర్శిస్తే సహించేది లేదని మంథని కాంగ్రెస్ నాయకులు మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్‌పై మండిపడ్డారు .మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు,వారి కుటుంబ సభ్యులను కించపరిచే విధంగా అనుచిత వాక్యలు చేసిన పుట్ట మధుకు వ్యతిరేకంగా మంథని,రామగిరి, కమాన్పూర్ ముత్తారం మండలాల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం డా.బి.ఆర్ అంబేద్కర్ చౌరస్తాలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు .ఈ సందర్భంగా నాయకులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్, మంథని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆయిలి ప్రసాద్, ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ బాలాజీ, రాష్ట్ర ఎలక్ట్రిసిటీ బోర్డు మెంబర్ శశిభూషణ్ కాచే, జిల్లా ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం, మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న, ప్రచార కమిటీ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్, ప్యాక్స్ చైర్మన్లు కొత్త శ్రీనివాస్, ఇనగంటి భాస్కరరావు, మాజీ జెడ్పిటిసి గంట వెంకటరమణా రెడ్డి,మార్కెట్ వైస్ చైర్మన్ మద్దెల రాజయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ పెంద్రు రమ, మాజీ కార్పొరేటర్ కొలిపాక సుజాత, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బూడిద శంకర్, ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షులు మంథని సత్యం, లద్నాపూర్ సర్పంచ్ రామచంద్రరావు, సీనియర్ నాయకులు మహేశ్వరావు కోలేటి మారుతి మాట్లాడుతూ.....పుట్ట మధుకు రాజకీయ భిక్ష పెట్టింది దుద్దిళ్ళ కుటుంబం అని వారు అన్నారు. ఎంపీటీసీగా,జెడ్పిటిసిగా అనేక పదవులు అవకాశం కల్పించిన ఘనత దుదిల్ల కుటుంబానిదేనని గుర్తుపెట్టు కోవాలని అన్నారు. అలాంటి కుటుంబంపై అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదని వారు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎప్పుడైనా, ఎన్నాడైనా ప్రెస్ మీట్ లో కుటుంబ సభ్యులను ప్రస్తావించామా అనేది గుర్తుంచు కోవాలని తెలిపారు. రాజకీయాల్ని కుటుంబలను తీసుకురావద్దని హితవు పలికారు. మంత్రి శ్రీధర్ బాబు మంథని నియోజకవర్గం తెస్తున్న నిధులను వారు చేస్తున్న అభివృద్ధి చూసి ఓర్వలేకనే ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. దుద్దిల్ల కుటుంబం అనుచిత వాక్యాలు చేస్తే యావత్తు తెలంగాణ సమాజం,కాంగ్రెస్ పార్టీ, మంథని నియోజకవర్గం ప్రజలు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు. ఇప్పటికైనా పద్ధతి మార్చుకోక పోతే భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని పత్రిక ముఖంగా తెలియజేయడం జరిగిందని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల అధ్యక్షులు, సర్పంచులు,మార్కెట్ కమిటీ చైర్మన్లు,నూతన సర్పంచ్లు,బ్లాక్ కాంగ్రెస్, సీనియర్ కాంగ్రెస్,నాలుగు మండలాల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, మహిళా కాంగ్రెస్,యూత్ కాంగ్రెస్ నాయకులు, దుద్దిళ్ళ కుటుంబ అభిమానులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో కమాన్ పూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ వైనాల రాజు, నాయకులు భాద్రపు శంకర్, కటకం రవీందర్,కటకం నారాయణ, లల్లు,తదితరులు పాల్గొన్నారు.

## అంజుమన్ ఇస్లామీయ కాంప్లెక్స్-2లో

# షట్టర్లను అమ్మేందుకు కిరాయిదారుల కుట్రలు

**-వక్ఫ్ బోర్డు అధికారులు, జిల్లా కలెక్టర్ దృష్టి సారించాలి**

**-సామాజిక కార్యకర్త అన్నేమల్ల సురేశ్ డిమాండ్**



**చురకలు ప్రతినిధి, కరీంనగర్ డిసెంబర్ 31 :** నగరంలోని తెలంగాణ చౌక్ లో ఉన్న అంజుమన్ ఇస్లామీయ కాంప్లెక్స్-2లోని కొందరు కిరాయిదారులు రింగ్ గా మారి, వక్ఫ్ బోర్డు షట్టర్లను 30 నుంచి 40 లక్షలకు, ఇతరులతో బేరం కుదుర్చుకొని విక్రయించేందుకు సన్నద్ధమై కుట్రలు చేస్తున్నానని, వక్ఫ్ అధికారులు, జిల్లా కలెక్టర్ రెవెన్యూ యంత్రాంగం దృష్టి సారించి తక్షణమే విచారణ చేపట్టాలని సామాజిక కార్యకర్త అన్నేమల్ల సురేష్ ఒక ప్రకటనలో బుధవారం డిమాండ్ చేశారు. అంజుమనే ఇస్లామీయ కాంప్లెక్స్ కు సంబంధించి వక్ఫ్ బోర్డుకు కిరాయిదారులు సుమారు సుమారు ఏడు లక్షల రూపాయలు బాకీ ఉన్నారని, అయినప్పటికీ కొందరు కిరాయిదారులు రింగ్ అయి వక్ఫ్ బోర్డు షట్టర్లను ఏకంగా ఇతరులకు అమ్మివేసేందుకు పూనుకున్నారని ఆరోపించారు. వక్ఫ్ బోర్డు షట్టర్లలో ప్రస్తుతం ఉన్నవారు కిరాయిదారులు మాత్రమే కానీ, యజమానులు కారన్న విషయం గుర్తు ఎరుగలన్నారు. వక్ఫ్ అధికారులు తక్షణమే క్షేత్రస్థాయిలో పరిశీలించి షట్లర్లను అమ్మే ఎందుకో ఫోటోలు చేస్తున్న వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గతంలో వక్ఫ్ ఆస్తులను పరిరక్షించాలని కోరుతూ తెలంగాణ వక్ఫ్ బోర్డు చైర్మన్ అజ్మతుల్లా హుస్సేనీ కి వినతి పత్రం అందజేసినట్లు పేర్కొన్నారు.

## పదవి విరమణ పొందిన

# తఖీఉద్దీన్ సేవలు మరువలేనివి



**-జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**చురకలు ప్రతినిధి,జగిత్యాల, డిసెంబర్ 31:** గత 30 ఏళ్లుగా పోలీస్ శాఖలో విధులు నిర్వర్తించి పదవి విరమణ పొందిన తఖీఉద్దీన్ సేవలు మరువలేనివని జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. బుధవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన పదవి విరమణ కార్యక్రమంలో ఏఆర్ఎస్ఐ సయ్యద్ తఖీఉద్దీన్‌ను శాలువాతో సన్మానించి జ్ఞాపికను అందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పదవి విరమణ అనంతరం కుటుంబసభ్యులతో ఆనందంగా వారి భావిజీవితం ఆయురా రోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షిచారు. ఎలాంటి సమస్య వచ్చిన తనను సంప్రదించ వచ్చన్నారు. అనంతరం పదవి విరమణ పొందిన ఏఆర్ఎస్ సయ్యద్ తఫీఉద్దీన్ ను పోలీసు వాహనంలో ఎక్కించి పోలీస్ బ్యాండ్ ఘనంగా వీడ్కోలు పలికాదు. ఈ కార్యక్రమంలో ఆరలు కిరణ్ కుమార్,వేణు,సిబ్బంది పాల్గొన్నారు.

# 2026..స్థానిక ఎన్నికల నామ సంవత్సరమే

**-మున్సిపల్, పంచాయతీరాజ్ ఎన్నికలపై ఆశావహుల దృష్టి**

**(కోరెం సుధాకర్ రెడ్డి, చురకలు ప్రతినిధి, హుజురాబాద్):** 2025 ముగిసి 2026 రానే వచ్చింది. 2023 నవంబరులో అసెంబ్లీ ఎన్నికలు,2024 ఏప్రిల్‌లో పార్లమెంట్ ఎన్నికలు,2025 లో గ్రామపంచా యతీల ఎన్నికలు జరిగాయి. 2026 మొదట్లోనే అంటే మార్చిలోపే మున్సి పల్,పంచాయతీరాజ్ ఎంపిటిసి జెడ్పి టిసి ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో తమ సత్తా చాటాలని ప్రధాన పార్టీలతో పాటు ఆశావహులు భావిస్తు న్నారు. పోరాటాల పురిటిగడ్డగా పేరొందిన పూర్వ కరీంనగర్ జిల్లాలో కాంగ్రెస్,బిఆర్ఎస్, బీజేపీ ప్రధాన పార్టీలు బలంగా పని చేస్తున్నాయి. మొన్నటి గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఆధిపత్యం చూపిన ప్పటికీ..గులాబీ, కాషాయ పార్టీలు తమ ఉనికిని చెప్పుకోదగ్గ రీతిలో చాటాయి. అధికార పార్టీ తన అధితిపత్యాన్ని మున్సిపల్ ఎన్నికల్లో చూపేందుకు ప్రయత్నాలు చేస్తోంది. ప్రభుత్వ వ్యతిరేకతను తమకు అనుకూలంగా మలచుకొని ఎదిగేందుకు ప్రయత్నం చేస్తోంది.

